# మాలతీ మాధవం

**పంతుల గోపాలం**

స్టేజంతా హర్షధ్వానాలతో మారుమ్రోగిపోయింది. విద్యార్థి బృందమంతా మాలతి గానాన్ని, నటనని వేయి విధాల పొగిడారు. ఆహ్వానింపబడిన పెద్దలందరూ ఆమె అభినయాన్ని, కంఠ మాధుర్యాన్ని, మెచ్చుకుంటూ తమకు తోచిన బహుమానాలనిచ్చి, నవ్వు ముఖాలతో యిళ్లకు వెళ్ళిపోతున్నారు. మాలతి తోటి స్నేహితుల అభినందనాలకి సమాధానాలనిచ్చుకుని తన వేషాన్ని మార్చుకోబోయే స్థితిలో, ఆప్యాయత ఉట్టిపడే ఒక పిలుపు వినిపించటంతో ఆశ్చర్యంతో 'ఎవరా!' అని వెనుదిరిగింది. ఆశ్చర్యంతో గడబిడయి శరీరమంతా బిడియంతో నిండిపోయింది. నోటమాట రాక తలవంచుకు నిలుచుంది. అతను ఆమె దగ్గరగా వచ్చి,

"వీనుల కింపైన మీ మనోహర గానానికి, నటనాకౌశలానికి మా అసోసియేషన్ తరపున ప్రత్యేక అభినందనములు." తన చేతిలో పూలచెండును ఆమెకు అందించాడు. ఆమె ఆనంద పులకితయై కొంత సేపటివరకు సమాధాన మియ్యలేదు.

"మీ అసోసియేషనుకు నా కృతజ్ఞత లర్పించండి" ఆమె సమాధానమిచ్చింది. అతను వెళ్ళిపోయాడు. అప్పుడామె తల పైకెత్తి అతడు వెళ్తున్న మార్గాన్ని వీక్షించింది. పూలచెండును అతిపొందికగా, మృదువుగా అరచేతిలో ఇముడ్చుతూ, అద్దానికి ఎదురుగా కూర్చుని తనని పరీక్షించుకుంది. సిగ్గుపడింది. పూలచెండును హృదయానికి హత్తుకుంది. చెంపలకు రాచుకుంది. తన్మయత్వంతో శరీరాన్ని మైమరచిన ఆమె, వెనకాల ఎవరైనా వస్తారేమోనని కూడ గమనించలేదు. వెనువెంటనే ఆమె మనస్సుకు తట్టి వెనుదిరిగి సబ్బురాలైంది. రాధ నిలుచుని వుంది. ఆమె యిదంతా గమనించిందో లేదో తెలియదు ఆమె ముఖంలో విచారం పొడ సూపుతోంది. ఎల్లప్పుడూ కిలకిల మంటూ ఎవరినో ఒకరిని వెంటవేసుకుని గోలచేస్తూ వచ్చే రాధ, ఈరోజు ఒంటరిగా, నిశ్శబ్దంగా, ముడుచుకున్న ముఖంతో, వెనకాల మౌనంగా నిలచోడానికి కారణమేమిటి? ఆమె చలాకీతనమంతా ఏమైంది? ఎవరు, ఎంత హృదయానికి దెబ్బతగిలేమాటన్నా, దానికి నూటిగా సమాధానమిచ్చి, విచారాన్ని దూరంగా నెట్టేసి ఈరోజు ఈ విషయంతో ఇలా ప్రత్యక్షమయిందంటే... కారణమేమై వుంటుంది?

"రాధా!...ఏమిటలావున్నావ్?" మాలతి రాధ దగ్గరగావెళ్ళి చేతులు పట్టుకుంది. రాధ కళ్ళలో నీళ్ళుతిరిగా యెందుకో? మాలతి కర్థంకాలేదు.

"మాలతీ! నీతో కొన్ని విషయాలు మాటాడాలి."

"నాతోనా..సరే! రా! యిలాకూర్చో!"

"ఇక్కడకాదు..." రాధ మాలతిని ఆపుతూ అంది.

రాధకాగులో బయలుదేరి 'బీచ్'కి వెళ్ళారు. రాత్రి పదిదాటిందేమో బీచంతా నిర్మానుష్యంగా వుంది దూరంనుంచి సముద్రపు ఘోష హోరుమంటోంది. కూర్చున్న పదినిముషాలవరకూ యిద్దరూ మౌనంగా వుండిపోయారు.

"మాధవాన్ని ఎరుగుదువుకదూ?" మాలతితో అంది రాధ.

"మాధవం...అంటే మన క్లాస్‌మేటే కదూ? ఇందాక పూలచెండు తెచ్చి ఇచ్చాడు..."

"మాధవమా?"

"అవును. ఏం?"

"అబ్బే!...ఏం లేదు...మాలతీ! మాధవమంటే నీకిష్టమేనా?"

"ఏం? నీకెందుకు? ఏదో విషయం చెప్తానన్నావు. మధ్యలో..."

"ఆ విషయమే మాలతీ!"

"అంటే..."

"మాధవం నా హృదయంలో స్థానం ఏర్పరచుకున్నాడు."

"నీకు మాధవం దగరబంధువనుకుంటాను."

"నాకు బావ అవుతాడు. త్వరలో నాకు కాబోయే..."

మాలతి నివ్వెరపోతూ రాధ వేపుచూసింది.

"...అయితే నిన్నవలసిం దేముంది?" అంది మాలతి. రాధ తల దించుకుంది. ఇసుకలో వ్రేళ్ళు దూర్చి ఆలోచించి తల పైకెత్తింది.

"మాలతీ! నువ్వు నా ప్రాణస్నేహితురాలవు. నీకు చెప్పకోక మరెవరికి చెప్పను? మాధవం మా వంశంలో, మాకు దగరవాడు చిన్నప్పటినుండీ ఒకేదగర పెరిగి పెద్దవారమయాము. మాధవమంటే మా యింటిలో వారందరికీ అమితమైన అభిమానం. ధనంలో వారికి మేమేమీ తీసిపోముకనుక మా ఉభయ బంధువర్గానికి మమ్మల్ని ఒక యింటివాళ్లను చేయాలనే అభిలాష వుంది. దానితో ఒక నిశ్చయానికి రావటానికి నిన్న వారిని ఇంటికి చూపుకై పిలిచాము. వస్తాడనుకోని మాధవం కూడా వచ్చాడు. నన్ను ప్రత్యేకంగాపిలచి,

'నీవు సుఖపడాలనుందా?' అనడిగాడు.

'అందుకే నిన్ను పెళ్ళిచేసుకుంటున్నా' అన్నాను.

'నీవు సుఖపడాలనుంటే ఈ పెళ్లి మానేయ్. నిన్ను నేను సుఖపెట్టలేను.'

"అంటే" నాకర్థంకాలేదు.

'రాధా! ఇన్ని మాటలెందుకు? నిన్ను నేను ప్రేమించలేను. నువ్వు వేరొకర్ని చేసుకోవడం మంచిది' అని వెళ్లిపోబోయాడు. దారికడ్డంగా వెళ్లాను.

"మాధవ్! చిన్నప్పటినుండి నీవెంటే తిరుగుతున్నాను. నువ్వేమాటన్నా సహిస్తూ, నిన్నేమాటన్నా సహించలేకపోతున్నా. ఎందుచేత? నీహృదయంకోసం...నిన్ను మనసారా ప్రేమించాను. నిన్ను విడిచి ఒక క్షణంకూడ చలువలేను. నీవు నన్ను ప్రేమింపకపోవడానికి నేను చేసిన అపరాధమేమిటో చెప్పు మాధవ్!...నన్నిప్పుడు వేరొకరిని వివాహం చేసుకోమంటే ఎలా చేసుకోగలను? చేసుకుని ఎలా సుఖపడగలను? నా జీవితమంతా యిలా కుమిలి కృశించవలసిందేనా? ఒక ఆడది సర్వనాశనమయితే నీకు సంతోషమేనా ఒక ఆడది కళ్లవెంట రక్తధారలు కారుస్తే నీకు సరదాగా వుంటుందా పిల్లపాపలతో కలకలలాడుతూ సంసారం చేయవలసిన ఒక నిర్భాగ్యస్త్రీ శ్మశానవాటికలో కట్టెలపై దగ్ధమవుతుంటే నీకు చిరునవ్వుగా వుంటుందా మాధవ్?...చెప్పు మాధవ్!' అంటూ మాధవం కాళ్లమీద పడిపోయాను మాలతీ! కొంతసేపటికి లేవనెత్తాడు. కళ్లు తుడిచాడు.

'రాధా! నీవు పిల్లపాపలతో కలకలలాడుతూ సంసారం చేయడమే నాకోరిక. నాజీవితంలో ఒకరిని నాశనం చేయాలనే తలంపు ఎన్నడూ లేదు. నిన్ను నేను సుఖ

పెట్టలేను. ఎందువలనంటే నేను...నిన్ను ప్రేమించలేదు కనుక..." అదే ఆఖరుమాట. కటికగుండె కరగలేదు.

నన్ను దాటి ఒక్క విసురున వెళ్ళిపోయాడు. అందుచేతే నేను నీ పాటకొనికి రాలేకపోయాను. మాధవం ఎప్పుడయితే ఒప్పుకోలేదో నన్ను వేరొకరికిచ్చి వివాహం చేయడానికి యింట్లో సిద్ధంగా వున్నారు. నా కేం తోచక తక్షణం బయలుదేరి నీకీ విషయం చెప్పకుండానని వచ్చాను..."

మాలతి కళ్ళవెంట నీళ్ళు తిరిగాయి. రాధ ముఖంలోకి చూసింది. వాడిపోయిన ముఖంతో, కన్నులనిండా నీరు గ్రమ్మిన ఆమెను చూడగానే మాలతి, రాధను ఒక్కసారి హృదయానికి హత్తుకుంది "నీ ఉద్దేశమేమిటి?" అని అడిగింది రాధ. మాలతి జవాబీయలేదు. జవాబు చెప్పలేకపోయింది. అక్కడ ఒక్క నిముషం కూడా కూర్చోలేకపోయింది. హఠాత్తుగా లేచి నిలబడింది. రాధ ఆశ్చర్యపోయింది. మాలతి నిలుచొని, "నేనేమీ చెప్పలేను రాధా! మళ్ళీ కలుస్తా...వస్తాను." అంటూ వెళ్ళిపోతోంది. "మాలతీ! కారుమీద వెళ్ళిపోదాం."

"మా యిల్లు దగ్గరలోనే వుంది. వెళ్ళిపోగలను." దూరంనుంచే అంటూ నడచి రోడ్డుమీదకు వెళ్ళి జనంలో కలిసిపోయింది. రాధకి అర్థంకాక కారుమీద ఒంటరిగా వెళ్ళిపోయింది.

అంగలు గబగబా వేసూ నడుస్తోన్న మాలతి తలలో ఆలోచనా పరంపరలు విపరీతమయాయి. అంతలోనే ఎవరిదో పిలుపువినిపించింది. ఆగి నలుప్రక్కలా చూసింది. ఎవరూ కనపడలా. దూరంగా కారులోంచి చేయూపుతున్నారెవరో! దగ్గరగా వెళ్ళింది. మసక చీకటిలో మాధవం కనిపించాడు.

"ఇలా వస్తున్నారేం? ఇంటికేనా వెళ్తోంటే, రండి...కూర్చోండి." మాటల దొంతరలలో అతని గొంతుక తడబడింది.

"...నేను వెళ్ళిపోగలను" ఆమె ఎలా వుందో కాని మాటలు స్థిరంగా వున్నాయి. మాధవం తలుపుతీసి వెలుపలికి వచ్చాడు. కొద్ది నిముషాలకి ఆమె వెళ్ళిపోబోయింది.

"చూడండి!....మీతో కొన్ని....మాటలు చెప్దామని..."

"నాతోనా!..." గొంతుక ఆశ్చర్యపోయినట్టుంది.

"అవును. ఏం?"

"అయితే...చెప్పండప్పుడే!"

"ఇక్కడ చెప్పడానికి తగిన వాతావరణం లేదు."

'ఏమి టన్నట్టు' మౌనంగా అతని ముఖంలోకి చూసింది.

"కొంత ప్రశాంతత అవసరం. అందుచేత కారులో కొంతదూరం..." మాలతి ఆలోచించి అంగీకారం సూచించడంతో మాధవం ముఖం వికసించింది. అనకుండా ఆమె కారెక్కగనే మాధవం హుషారుగా కూర్చుని 'డ్రైవ్' చేస్తూ, రాధ మాలతి ఎక్కడ కూర్చున్నారో అదే స్థలంలో కారు ఆపాడు. ఇద్దరూ కారులోంచి దిగారు. మాధవం గుండెలు వేగిరైనాయి. ఇంతరాత్రిలో యిలా ఏకాంతంగా యిద్దరూ కూర్చుని మాటాడుకోవడం ఏ స్నేహితుడైనా చూస్తే ఏమనుకుంటాడు? అందులో ఆ సమయం...నాటకం జరిగినరాత్రి...తెలవారేలోపున కాలేజీ గోడలమీద యిద్దరిపేరులూ తాటికాయలంత అక్షరాలతో లిఖించబడితే ఏం చేయగలరు? కారులోంచి ఏదో విషయం చెపామని తీసుకొచ్చాడు. ఏం చెబుతాడు?... ఎలా చెప్పాలి? ఎందుకీ బుద్ధి పుట్టింది? ఈ సమయానికే ఈ బుద్ధి పుట్టిందెందుచేత? ఆడదాన్ని ఒంటరిగా పిలిచి ఆమెను ప్రేమించానని చెప్పమంటే ఆమె ఏమనుకుంటుంది? మాధవానికి ముచ్చెమటలు పోస్తున్నాయి. తనేదో దొంగతనం చేస్తున్నవాడిలా అయిపోయాడు. ఇద్దరూ దూరదూరంగా కూర్చున్నారు. మాధవం పెదవులు వణుకుతున్నాయి. ఎలా ప్రారంభించాలో తెలియక తికమక పడుతున్నాడు. ఆమె రాబోయేమాటలకి ఎదురుచూస్తోంది కాబోలు వినడానికి సిద్ధంగా కూర్చుంది.

"మాలతీ!..." మొదలుపెట్టాడు. మనస్సులోనే అనుకుంది: "చెప్పండి."

"ఆగ్రహించుకోగూడదూ!"

"అటువంటి విషయాలా?"

"ఏమో, నాకేం తెలుసు? అంటునా, చెపునా...నాకీమధ్య పెళ్ళి సంబంధాలొస్తున్నాయి..." అంటూ ఆమె వేపు చూశాడు.

"మంచిదే," అంది ముక్తసరిగా తలదించుకుంటూ.



ఇంటిలో పల

చిత్రకారుడు: ఎస్. వి. రామారావు—మద్రాసు.

లలితకళా అకాడమీ ఢిల్లీలో జరిపిన అఖిలభారత చిత్రకళాప్రదర్శనంలో "మోడరన్ పెయింటింగ్స్" విభాగములో సెలెక్టయి ప్రదర్శింపబడుతున్న చిత్రము.

# ★ మాలతీమాధవం ★

"కాని నా కిష్టం లేదు."

"అయితే ఆ పెళ్ళి మానెయ్యండి."

"వన్నెపిల ఒకామె వుంది."

"ఆమెనే చేసుకోండి."

"ఆమె ఒప్పుకోనంటే..."

"ఆమె అలా అందా?"

"మాలతీ!" కళ్ళలోకి చూస్తూ చేతులు చాచాడు.

"ఆగండి!" గట్టిగా అంది. మాధవం నిశ్చేష్టుడయాడు.

"మీరనేదేమిటి?" మళ్ళీ అంది.

"...మిమ్మల్ని...ప్రేమిం...చా..." ఆమాటనడమే తడవుగా ఆమె దిగ్గున లేచింది.

"మీరు చెప్పవలసింది ఇంతేనా...ఇంకేమైనా వుందా?" ఆమె ముఖం వేరొక ప్రక్క వుంది. ఆగ్రహంతో గొంతుక జీరపోయింది.

"అంటే...మీరు...నన్ను..."

"ప్రేమించలేదంటే ఆశ్చర్యంగా వుందా?" ఆ మాట అతని హృదయంలో శూలంలా పొడుచుకుంది. ముఖం మసిబొగ్గయింది.

"మీ సూటును, బూటును, అందాన్ని, సకలైశ్వర్యములతో తులతూగుతున్న మిమ్మల్ని, మీ కారును చూసి ప్రేమించలేదెందుకనో అని సందేహపడుతున్నారా?"

ఏమిటిది? మాట్లాడుతున్నది మాలతేనా? ఆమె నిజంగా నన్ను ప్రేమించలేదా? ఆమె ఈ ముద్దు సహకరింపులో, నోట్సు ఇవ్వటంలో ఆమె చూపించిన అనురాగమంతా నటనేనా? లేక నేను ప్రేమని భ్రమపడుతున్నానా? ఆమె నన్ను త్యజించడానికి కారణమేమిటి? నేను ధనధాన్యాదులతో తులతూగుతూ, గర్వపడుతున్నానని అపోహపడుతోందా? అనుకుని

"క్షమించండి! మీరిలా అంటారని కలలో కూడా అనుకోలేదు." అవమానంతో కృంగిపోతూ అన్నాడు మాధవం.

"దయుంచి ఇలాంటి పిచ్చితలపులు ఇంకెప్పుడూ ఎవరిదగ్గరా అనవద్దని మనవి..." ఆ నిముషంలో ఆమె రూపం ఎలావుందో అతను గుర్తించలేకపోయాడు. మాలతి తల దించుకుని విసురుగా ప్రక్కనుంచి నడుచుకు వెళ్ళిపోయింది. మాధవం నిశ్చేష్టుడయాడు. మాలతి ప్రవర్తన అతన్ని పిచ్చివాణ్ణి చేసినట్టయింది. మాలతి మంచిపనే చేశానని సమర్థించుకుంది. తన మాటల్లో తప్పులు లేవని నిర్ధారణ చేసుకుంటూ అడుగులు గబగబా వేస్తూ యింటికి చేరుకుంది.

* * *


మాలతి ఉన్నపాటునే ఎవడితోనో లేచిపోయింది. ఈ విషయాన్ని ఊరంతా కోడైకూసింది. ఈనాడు స్త్రీలు తమ గౌరవాన్ని ఎలా నిలబెట్టుకుంటున్నారో మగవాళ్ళందరూ చాటి చెప్పుకున్నారు. ఇప్పటి చదువుకున్న ఆడవాళ్ళందరూ ఇంతేనని అమ్మలక్కలందరూ మాటలు విసురుకున్నారు. మాధవం నిలువునా కూలిపోయాడు. ఆ తుచ్ఛురాల్ని మనస్సులోంచి వేరు చేసుకోవాలనుకుని మనస్సు మార్చుకున్నాడు. కొద్దిరోజులకి రాధా, మాధవులకు వైభవోపేతంగా ఆవ్వాళ్లో వివాహం జరిగింది. వారి వివాహాన్ని వేయినోళ్ళ కొనియాడుతూ వూరూరా చెప్పుకున్నారు.

రాధా, మాధవులిద్దరూ ఒక రోజు తీరికగా కూర్చొని ఉత్తరాలు పరిశీలించుకుంటున్నారు. మాధవం తనకొక ఉత్తరాన్ని విప్పి చదువుకుని, చకితుడయాడు!

"మాధవం!

నిన్ను ప్రేమించలేకపోయినందుకు నన్ను మనసారా క్షమిస్తావని నమ్ముతున్నాను. రాధ కన్నీరు చూసాక నేను నిన్ను నేను ప్రేమింపలేకపోయాను. ఆమె నిన్ను ప్రాణంకన్నా మిన్నగా ప్రేమించింది. మీ బంధువర్గంలో ఆమె ఒకతె. చిన్నప్పటినుండి నీకోసమే ఆమె జపిస్తోంది. ఆమె జీవితంలో నిన్నొదులుకుంటే మరణం తప్ప వేరొక మార్గమామెకు లేదని నాకు తెలుసు. అటువంటి ఆమెను త్యజించి జాతిలో, ధనంలో, అన్నిటిలో హీనంగావున్న ఒక బీదస్త్రీని పెళ్ళిచేసుకుని నీ జీవితంలో నువ్వేం సుఖపడగలవు? లోకం నిన్ను చూసి నవ్వదూ? హేళన చెయ్యదూ? నువ్వు నలుగురిలో నగుబాటు చెందుతావా? నాకోసం ఒక నాగరిక యువతి సర్వనాశనం కావడం నాకిష్టం లేదు. అన్నయ్యా! నేనిప్పుడు అమ్మతో బాబయ్యగారింట్లో వుంటూ చదువుకుంటున్నాను. వదినకు నా నమస్కారములు.

మాలతి." ★



రెమి హాస్యనాటకం—ప్రతి శుక్రవారం రేడియో సిలోన్—41.72 మీటర్ల మీద సా|| 6-30 నుండి 6-45 గం||ల వరకు వినండి.